ఢిల్లీ కాలుష్యంపై మరోమారు సుప్రీం సీరియస్

మొదటిపేజీ తరువాయి..

పెరుగుతున్న వాయు కాలుష్యానికి తీవ్రమైన ఆందోళన కలిగించే అంశాలుగా పేర్కొంది. తక్షణమే టోల్ ప్లాజాలను మూసేయాలని ఆదేశించింది. తాత్కాలిక నష్టాలను పౌర సంస్థతో భర్తీ చేసుకోవచ్చని సూచించింది. కాలుష్య నియంత్రణ కోసం తాత్కాలిక లేదా స్వల్ప కాలిక చర్యలు కాకుండా దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం అని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఢిల్లీ ప్రభుత్వం పాఠశాలలను మూసివేయడం, ఆన్‌లైన్

తరగతులను అనుమతించడంపై సవాళ్లు సహా పిల్లలపై కాలుష్యం ప్రభావంపై దాఖలైన పిటిషన్లను విచారించిన కోర్టు.. జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. ఇటువంటి చర్యలు తాత్కాలిక ఉపశమనం కల్పించడానికి ఉద్దేశించిన మధ్యంతర విధాన నిర్ణయాలు అని పేర్కొంది. శీతాకాలంలో పాఠశాలలు 10 నుంచి 15 రోజులు మూసివేయబడతాయని ధర్మాసనం తెలిపింది. ఏ కారణంతోనైనా ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోకూడదని ధర్మాసనం పేర్కొంది. ఢిల్లీ ప్రభుత్వం తరపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి మాట్లాడుతూ.. పాత వాహనాలు కాలుష్య స్థాయిలను మరింత దిగజారుస్తున్నాయని తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుని అల్లాడిపోతోంది. శీతాకాలం కావడంతో ఢిల్లీలో వాయు కాలుష్య సంక్షోభం తలెత్తింది. గత కొన్ని రోజులుగా వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయిలో నమోదవుతోంది. ఏక్యూఐ లెవెల్స్ 400కిపైనే నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు పలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాలుష్య కట్టడికి ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. ఇప్పటికే పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలోని అన్ని సంస్థలకు 50శాతం వర్క్ ఫ్రమ్ హోమ్‌ను తప్పనిసరి చేసింది. ఢిల్లీ ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు తప్పనిసరిగా 50 శాతం వర్క్ ఫ్రమ్ హోమ్ పద్ధతిలో పనిచేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధిస్తామని కూడా హెచ్చరించింది. అంతేకాదు, కాలుష్య నిరోధక ఆంక్షల కారణంగా పని కోల్పోయిన రిజిస్టర్డ్ నిర్మాణ కార్మికులకు రూ. 10,000 పరిహారం అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాజధాని ఢిల్లీలో కాలుష్యం కట్టడిపై అక్కడి ట్రిపుల్ ఇంజిన్ సర్కారు చేతులెత్తేసింది. రోజురోజుకూ దిగజారుతున్న కాలుష్య ప్రమాణాలపై బీజేపీ మంత్రి మంజీందర్ సింగ్ మంగళవారం ప్రజలకు క్షమాపణ చెప్పారు. కాలుష్య కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమేనని అంగీకరించిన ఆయన, ఆ తప్పునకు మాత్రం మునుపటి ఆప్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కేవలం 9,10 నెలల్లో కాలుష్య స్థాయిని తగ్గించడం సాధ్యం కాదన్నారు. ఢిల్లీలో కాలుష్యం నేపథ్యంలో ఇక నుంచి పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ (ఖజఅఅ)ని చూపిన వాహనదారులకే ఇంధనం నింపాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఢిల్లీలోనే సీఎం రేవంత్ మకాం

మొదటిపేజీ తరువాయి..

నేరుగా ఢిల్లీ వెళ్ళిపోయారు. ఓట్‌చోరీ అంటూ 14న అక్కడ రామ్ లీలా మైదానంలో పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ ముఖ్యులతో కూడా భేటీ అయ్యారు. ఇక మంగళవారంనాడు సోనియాగాంధీ, ఇద్దరు కేంద్ర మంత్రులతో కూడా సమావేశమయ్యారు. అంతవరకు బాగానే ఉన్నా? సీఎం ఇన్ని రోజులు ఢిల్లీలో ఉండటం మీదనే రకరకాల అనుమానాలు, చర్చలు వస్తున్నాయి. వాస్తవానికి సోమవారం ఉదయమే ఆయన హైదరాబాద్ తిరిగి వస్తారని అంతా భావించారు. అలా కాకుండా మూడు రోజులు ఢిల్లీలో మకాం వేశారంటే?ఏదో జరిగిపోతోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే రాహుల్ కూడా అక్కడ లేదు. ఆయన జర్మనీ పర్యటనకు వెళ్లారు. సీఎం ఢిల్లీ టూర్‌కు ముందే మాట్లాడిన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ క్యాబినెట్ పునర్ వ్యవస్థీకరణకు కసరత్తు జరుగుతోందని ప్రకటించారు. దీంతో ఆ విషయమై సీరియస్‌గా వర్కౌట్ చేయడం కోసమే ముఖ్యమంత్రి ఇన్నాళ్ళు ఢిల్లీలో ఉన్నారా అన్నది కూడా అనుమానమే. ఇదే అయితే రాహుల్ ఉంటేనే ఇది ముందుకు సాగుతుంది. అదే సమయంలో మరిన్ని అనుమానాలు కూడా ఉన్నాయి . హైదరాబాద్ రవీంద్రభారతిలో సోమవారం నాడు దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ జరిగింది. ఆ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నట్టు చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల దాకా ఇదే మాట వినిపించింది. ఎస్పీ బాలు విగ్రహాన్ని సీఎం ఆవిష్కరిస్తారని అనుకున్నా కానీ జరగలేదు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో సీఎం రాకపోవడానికి.. ఢిల్లీ మీటింగ్స్‌కు మించిన ప్రత్యేక కారణాలు వేరే ఉన్నాయా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో పెట్టడాన్ని వ్యతిరేకించారు కొందరు తెలంగాణ కవులు. రాష్ట్ర గీతంగా ఉన్న జయ జయ జయహే తెలంగాణ పాటను అప్పట్లో పాడటానికి ఎస్పీబీ నిరాకరించారని, అలాంటి గాయకుడి విగ్రహం ఇక్కడ ఎందుకంటూ.. పృథ్వీ లాంటి తెలంగాణా ఉద్యమకారులు అభ్యంతరం చెప్పారు. ఇది మెల్లిగా పెరిగి వివాదాస్పద స్థాయికి చేరుకుంది. అందుకే ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ విగ్రహావిష్కరణకు డుమ్మా కొట్టారన్నది కొందరి విశ్లేషణ. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి శ్రీధర్ బాబును పంపించి తాను మాత్రం కావాలనే ఢిల్లీలో పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రులతో షెడ్యూల్ పెట్టుకున్నారని అనుమానించే వాళ్ళు సైతం ఉన్నారు. మంగళవారంనాడు ఢిల్లీలో బిజీ షెడ్యూల్‌లోనే ఉన్నారు సీఎం. పార్టీ పెద్ద సోనియాగాంధీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని కలిసి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించమని విజ్ఞప్తి చేశారు. మొత్తం 105 స్కూల్స్ పెట్టాలనుకుంటున్నందున వీటి కోసం తీసుకునే రుణాలను ఎఫ్‌ఆర్‌బీఎం నుంచి మినహాయించాలని నిర్మలను కోరారు సీఎం. తర్వాత కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి రాష్ట్రంలో ఐఐఎం ఏర్పాటుకు కావాల్సిన 200 ఎకరాల భూమిని గుర్తించామని చెప్పారు. అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తామని కూడా వివరించారు. ఇకపోతే బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు వచ్చారు. ఆమెకు డిప్యూటీ సిఎం భట్టి స్వాగతం పలికారు. షెడ్యూల్ ప్రకారం సిఎం రేవంత్ రెడ్డి స్వాగతించాలి. కానీ ఢిల్లీలోనే ఉండిపోవడంతో రాలేకపోయారు. ఎవరి అనుమానాలు ఎలా ఉన్నా.. ఈ మూడ్రోజులు అక్కడే ఎందుకు మకాం వేశారన్న దానిపై అనుమానాలు కలుగుతూనే ఉన్నాయి.

దేశీయ క్యాబ్ భారత్ ట్యాక్సీ

జనవరి 1నుంచి ఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ,డిసెంబర్ 17(సాక్ష్యం): ఉబర్, ఓలా, ర్యాపిడో వంటి ప్రైవేటు సంస్థలకు దీటుగా కేంద్ర సహకార శాఖ ఆధ్వర్యంలో దేశంలో తొలిసారిగా సహకార క్యాబ్ సేవలు ప్రారంభం కాబోతున్నాయి. 'భారత్ ట్యాక్సీ' పేరుతో వస్తున్న ఈ సేవలు వచ్చే నెల నుంచి ప్రారంభం కాబోతున్నాయి. తొలుత దేశ రాజధాని ఢిల్లీలో జనవరి 1వ తేదీ నుంచి ఈ సేవలను అందుబాటులోకి తెస్తున్నట్టు కేంద్రం తాజాగా ప్రకటించింది. ఆ తర్వాత ఈ యాప్ సేవలను దేశ వ్యాప్తంగా అందుబాటులోకి తేనున్నారు. ఇందులో ఆటో, క్యాబ్, బైక్ సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. ఈ సేవలకు సంబంధించి అన్ని ఏర్పాట్లూ పూర్తయినట్లు వెల్లడించింది. ఈ భారత్ ట్యాక్సీ యాప్ ఆండ్రాయిడ్, ఐవోఎస్ రెండింటిలోనూ అందుబాటులో ఉంటుంది. యూజర్లు తమ మొబైల్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఇదివరకు ఉన్న క్యాబ్ ఛార్జీల నుంచి ప్రయాణికులకు ఉపశమనం కలిగించేలా.. ఎలాంటి సర్వీస్ ఛార్జీలు లేకుండానే ఈ సేవలను పొందే అవకాశముంది. సుమారు 56 వేల మంది డ్రైవర్లు భారత్ ట్యాక్సీ యాప్‌లో రిజిస్టర్ చేసుకున్నట్లు కేంద్రం తెలిపింది. ఈ సేవల్లో రైడ్ ద్వారా వచ్చే ఆదాయం మొత్తాన్ని డ్రైవర్లకే చెల్లిస్తారు. అతి తక్కువ నామినల్ రుసుముతో డ్రైవర్లు ఈ ప్లాట్‌ఫాంలో పనిచేయవచ్చని తెలిపింది.

పాఠశాలలకు బాంబు బెదరింపులు

గాంధీనగర్,డిసెంబర్ 17(సాక్ష్యం): గుజరాత్‌లో బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. అహ్మదాబాద్ లోని పలు పాఠశాలలకు బుధవారం ఉదయం బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. అప్రమత్తమైన పోలీసులు ఆయా పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు. నగరంలోని మహారాజా అగ్రసేన్ స్కూల్, వేజల్పూర్ జైడస్ స్కూల్, నిర్మాణ్ స్కూల్, డివైన్ స్కూల్, ఆవిష్కర్ స్కూల్, కలోల్ దేవ్ ఇంటర్నేషనల్ సహా ప్రముఖ పాఠశాలలకు ఈ బెదిరింపులు వచ్చాయి. పాఠశాలల ఆవరణలో పేలుడు పదార్థాలు ఉంచినట్లు బెదిరింపు మెయిల్‌లో పేర్కొన్నారు. అప్రమత్తమైన ఆయా పాఠశాలల యాజమాన్యాలు పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో పాఠశాలల వద్దకు చేరుకొని తనిఖీలు చేపట్టారు. విద్యార్థులు, సిబ్బందిని బయటకు పంపి క్షుణ్ణంగా సోదాలు చేపట్టారు.

జర్మనీలో రాహుల్ పర్యటన

బెర్లిన,డిసెంబర్17(సాక్ష్యం): జర్మనీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటన బిజీబిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మ్యూనిచ్‌లోని బీఎండబ్ల్యూ ప్లాంట్‌ను రాహుల్ గాంధీ సందర్శించారు. అందులోని తాజా మోడల్ కార్లు, ఎలక్ట్రిక్ బైక్‌లు.. ఎం సిరీస్, బీఎండబ్ల్యూ ఐఎస్3, రూల్స్ రాయిస్ తదితర వాహనాలను ఆయన పరిశీలించారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తయారీ రంగంపై దృష్టి పెట్టాలంటూ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. దేశంలో చిరు వ్యాపారులను పట్టించుకోవడం లేదంటూ కేంద్ర వైఖరిని తప్పుపట్టారు. ఈ సందర్భంగా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక వీడియోను పోస్ట్ చేసి ఆయన.. కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. టీవీఎస్ 450 సీసీ మోటార్ సైకిల్‌ను బీఎండబ్ల్యూ భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఇది భారతీయ ఇంజినీరింగ్ పనితనానికి గర్వకారణంగా ఉందన్నారు. తయారీ రంగం.. బలమైన ఆర్థికాభివృద్ధికి వెన్నుముక వంటిందని అభివర్ణించారు. కానీ విచారం ఏమింటే.. భారత్‌లో మాత్రం ఈ తయారీ రంగం అనేది తగ్గిపోతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని వేగవంతం చేయాలంటే.. మనం మరిన్ని ఉత్పత్తి చేయాల్సి ఉందన్నారు.పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతున్నాయి. డిసెంబర్ 15 నుంచి 20వ వరకు జర్మనీ రాజధాని బెర్లిన్ వేదికగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ జరుగుతుంది. ఇందులో పాల్గొనేందుకు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ వెళ్లారు. ÷ూహుల్ చేస్తున్న ఈ పర్యటనపై బీజేపీ వ్యంగ్యంగా స్పందించింది. ఒక వైపు పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతుండగా.. ఆయన విదేశాలకు వెళ్లడం ఏమిటని ప్రశ్నించింది. దేనికి ప్రాధాన్యత ఇవ్వల్లో రాహుల్‌కు తెలియదని ఆ పార్టీ అభిప్రాయపడింది. అంతేకాదు.. లీడర్ ఆఫ్ పర్యటన్, లీడర్ ఆఫ్ పార్టీయింగ్ అని వ్యాఖ్యానించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఆయన పర్యటనపై బీజేపీ ఈ సందర్భంగా విమర్శలు గుప్పించింది. బీజేపీ విమర్శలపై రాహుల్ సోదరి ప్రియాంకా గాంధీ కాస్తా ఘాటుగా స్పందించారు. అయితే 2005లో అప్పటి యూపీయే ప్రభుత్వం.. జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టింది. దీనికి జాతిపిత మహాత్మా గాంధీ పేరు పెట్టింది. తాజాగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పేరును మార్చేసింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశ చరిత్ర నుంచి గాంధీ, నెహ్రూల పాత్ర చెరిపేసే కుట్ర జరుగుతుందంటూ కాంగ్రెస్ పార్టీ మండిపడింది. నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనకు ఆ పార్టీ పిలుపునిచ్చింది. ఇక పార్లమెంట్ శీతకాల సమావేశాలు డిసెంబర్ 19వ తేదీతో ముగియనున్నాయి. ఈ సమావేశాల చివరి మూడు రోజులు సభ్యులంతా సభకు హాజరు కావాలంటూ ఇప్పటికే ఆ పార్టీ విప్ జారీ చేసింది.

8 నెలలుగా కాలువ మరమ్మత్తులపై నిర్లక్ష్యం

నిజామాబాద్,డిసెంబర్17(సాక్ష్యం): నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో ఉరి వేసుకున్న నిజామాబాద్ అభివృద్ధి పేరిట ఏర్పాటు చేసిన ప్లెక్సీ కలకలం రేపింది. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ పక్కన ఉన్న లలిత కాంప్లెక్స్ షాప్ రెండర్స్ ఏర్పాటు చేసిన ప్లెక్సీ జిల్లాలో చర్చకు దారి తీసింది. మురికి కాలువ మరమ్మతుల కోసం మున్సిపాల్ సిబ్బంది గత 8 నెలల క్రితం జేసీబీ ద్వారా పనులు చేపట్టి ఇప్పటివరకు దాన్ని పూడ్చలేదని, ఈ సందర్భంగా మురికి కాలువను సరి చేయమని లలిత కాంప్లెక్స్ షాప్ రెంటల్స్ అందరూ కలిసి మున్సిపాలిటీ సిబ్బందికి ,ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేశారు. అయినప్పటికి ఎటువంటి స్పందన రాలేదని మురికి కాలువ నుండి వచ్చే దుర్వాసన, విపరీతంగా పెరుగుతున్న దోమల ద్వారా కాంప్లెక్స్ వాళ్లందరూ అనారోగ్యాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారాలు పూర్తిగా పడిపోయాయని తమ సమస్యను పరిష్కరించే నాధుడే కరువాయాలని కాంప్లెక్స్ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. బస్టాండ్ పక్కనే ఉన్ మురికి కాలువను చూసుకుంటూ ఎన్నోసార్లు ప్రయాణం చేసిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే, ఎంపీలకు సమస్య దృష్టికి రావడం లేదని, సమస్య తీరడం లేదు అని ప్లెక్సీలో పేర్కొన్నారు.

స్పీకర్ తీర్పు రాజ్యాంగ విరుద్ధం

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్యేలు చెబుతున్నారని సంజయ్ అన్నారు. 'మా వాదనలు పట్టించుకోకుండా ఏకపక్షంగా తీర్పునిచ్చారు. స్పీకర్ తీరు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంది. తీర్పు కాపీని అధ్యయనం చేసి హైకోర్టుకు వెళ్తామ'ని సంజయ్ తెలిపారు. ట్రిబ్యునల్ చైర్మన్ గా ఉన్న స్పీకర్ తీర్పును వ్యతిరేకిస్తున్నామని, స్పీకర్ రాజ్యాంగానికి, చట్టానికి లోబడి ఉండాలని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. స్పీకర్ పూర్తిగా విఫలమయ్యారని, స్పీకర్ తీర్పుపై జనాలు నవ్వుకుంటున్నారని, వ్యవస్థలపై ఉన్న నమ్మకం పోయిందని అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే ఉప ఎన్నికలు వస్తాయా అని సీఎం అన్నారని, తాజాగా స్పీకర్ జడ్జిమెంట్ కూడా సీఎం మాటలలాగానే ఉందని విమర్శించారు.

సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి

గ్రామపాలన పడకేయడంతో ఓటుతో సమాధానం

తూప్రాన్ మండల సర్పంచ్‌లతో హరీష్ రావు

సిద్దిపేట,డిసెంబర్17(సాక్ష్యం): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని.. రేవంత్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, డంపు యార్డులు అన్నీ మూలకు పడ్డాయని తెలిపారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని అన్నారు.బుధవారం నాడు గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలనికి చెందిన పలువురు సర్పంచ్‌లను హరీష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని... ప్రజల తీర్పు చూసి కాంగ్రెస్ నాయకులకు షాక్ తగిలిందన్నారు. మొదటి దఫా ఫలితాలు చూసి షాక్ అయ్యారని.. రెండో దఫా ఫలితాలు చూసి మైండ్ బ్లాక్ అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. ఇక ఈ రాత్రి వచ్చే మూడో దశ ఫలితాలు కూడా కాంగ్రెస్ పార్టీనీ నిరాశపరచక తప్పదని అన్నారు. ఈ ఓటమి భయంతోనే ఇప్పుడు డబ్బు సంచులు పట్టుకొని హైదరాబాద్ నుంచి బయలుదేరారని తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నాడు ఢిల్లీలో అవార్డులు ఇస్తే తెలంగాణ పల్లెల పేర్లు లేకుండా జాబితా ఉండేది కాదని.. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో తెలంగాణకు ఒక్క అవార్డు కూడా రాలేదని అన్నారు. పల్లెలు అపరిశుభ్రంగా మారాయని... కనీసం కేసీఆర్ కొనిచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. నాడు కేసీఆర్ ప్రతి నెలా పల్లెలకు నిధులు విడుదల చేసేవారని.. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు బంద్ అయ్యాయన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులను మాజీ మంత్రి హెచ్చరించారు. దాడులు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు.బిఆర్ఎస్‌లో గెలిచిన వారిని బలవంతంగా పార్టీలో చేర్చుకోవాలని చూసినా కుదరదన్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులని గుర్తుంచుకోవాలని..వారు బెదిరింపులకు లొంగరని స్పష్టం చేశారు. దేశం వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా వెళ్తోందని.. బహుశా మరో ఆరు నెలల్లోనో ఏడాదిలోనో ఎన్నికలు రావచ్చని చెప్పుకొచ్చారు. రెండేళ్లలో కచ్చితంగా మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని... మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. గెలిచిన సర్పంచులంతా ధైర్యంగా ఉండాలని.. మళ్ళీ గ్రామాలకు మంచి రోజులు వస్తాయని... అభివృద్ధి పథంలో గ్రామాలన్నీ ప్రయాణిస్తాయని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

పాత సామాన్ల డింపింగ్ అగ్నికి ఆహుతి

సిద్దిపేట,డిసెంబర్ 17(సాక్ష్యం): సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలోని ఓ పాత ఇనుప సామాన్ల డంపింగ్ యార్డులో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. డంపింగ్ యార్డులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో.. రూ.లక్షల విలువైన వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. నిల్వ ఉంచిన ప్లాస్టిక్ వస్తువులకు మంటలు అంటుకొని క్షణాల్లో ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ÷ర్ఇరజిన్లతో హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్లు **1. శ్రీమతి గడెపాగ చందన** భర్త గడెపాగ లక్ష్మణ్ మరియు **2. శ్రీమతి గడెపాగ అమృత** భర్త గడెపాగ నర్సింగ్ రావు, దిగువ పేర్కొన్న ఆస్తికి సంబంధించిన ఎస్.ఆర్.ఓ, నిజామాబాద్ (ఆర్.ఓ) వద్ద ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్స్ (లింక్) పత్రాలు నెం. **4428/1982, తేదీ: 09-07-1982,** పోగొగొట్టుకోవడం జరిగింది. పై పత్రాలు ఎవరికైనా దొరికినట్లయితే, వాటిని దిగువ పేర్కొన్న కార్యాలయానికి తెలియజేయవలసిందిగా లేదా అప్పగించవలసిందిగా కోరడమైనది. నా క్లయింట్ ఇంకా తెలియజేయునది ఏమనగా, అతను పైన పేర్కొన్న ఆస్తిని తనఖా పెట్టి రుణం పొందాలనుకుంటున్నారు. ఈ లావాదేవీపై ఏ వ్యక్తికైనా ఏదైనా దావా/హక్కు/వివాదం ఉన్నట్లయితే, ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు దిగువ సంతకం చేసిన వారికి తెలియజేయాలి, అలా చేయని పక్షంలో, తదుపరి ఎటువంటి దావాలు/అభ్యంతరాలు స్వీకరించబడవు మరియు నా క్లయింట్ లావాదేవీని పూర్తి చేస్తారు.

ఆస్తి షెడ్యూల్

రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ నిజామాబాద్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, వార్డు నెం. (6), బ్లాక్ నెం. (1)లో, కంటేశ్వర్ వద్ద ఎల్.పి. నెం. 68/81, తేదీ: 03-08-1981, మున్సిపల్ నెం. (6-1-132/A) దీని విస్తీర్ణం **(337.77) చదరపు గజాలు** లేదా (282.40) చదరపు మీటర్లు. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. (27)లోని రవీందర్ ఇల్లు, **దక్షిణం:** 40-0 అడుగుల వెడల్పు గల రహదారి, **తూర్పు:** ప్లాట్ నెం. 34లోని రాజమణి మరియు ఇతరుల ఇల్లు, **పశ్చిమం:** ప్లాట్ నెం. 32లోని అశోక్ మరియు రాజారాం ఇల్లు.

సం/- పి. సంతోష్ కుమార్, అడ్వకేట్
#1-8-506/2/A/1, అద్నాన్ చాంబర్స్,
ప్రకాష్‌నగర్, బేగంపేట్,
సికింద్రాబాద్-500016.
సెల్: 09440067560

ఒరిజినల్ దావా నం. 408/2025

గౌరవనీయ న్యాయస్థానం
IV అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి
బెలగావి, స్థలం: బెలగావి

మధ్య:
1) బసవరాజ్ తండ్రి మల్లప్ప కామటి
.....వాది

మరియు:
1) శ్రీ శ్రీనివాస్ రెడ్డి కొండం & ఇతరులు
.....ప్రతివాదులు

సైటేషన్

టు:
శ్రీనివాస్ రెడ్డి కొండం
వయస్సు: 55 సంవత్సరాలు, వృత్తి:
వ్యవసాయం, నివాసం: 17-166/A, శ్రీనగర్ కాలనీ. హనుమాన్ దేవాలయం దగ్గర,
సిద్దిపేట, మెదక్, తెలంగాణ-502103
.....ప్రతివాది నెం.1

అయితే, వాది ప్రతివాదులపై అమ్మకపు ఒప్పందాన్ని నిర్దిష్టంగా అమలు చేయాలని కోరుతూ, మరియు దాని పర్యవసానంగా దావా షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తులైన, ఆర్.ఎస్. నెం.157/*/2 గల వ్యవసాయ భూమి, విస్తీర్ణం 01 ఎకరం 29 గుంటలు, అంచనా రూ. 4.11 పైసలు, కె.కె. కొప్ప గ్రామం, తాలూకా మరియు జిల్లా: బెళగావిలో ఉన్న ఆస్తిపై ప్రకటించాలని కోరుతూ పై దావాను దాఖలు చేశారు. మరియు మీరు పై దావాలో ప్రతివాది నెం.1గా ఉన్నారు. కావున, ఈ నోటీసును స్వీకరించి, మీరు ఈ గౌరవనీయ న్యాయస్థానం ముందు **జనవరి 27వ తేదీ 2026న ఉదయం 11.00 గంటలకు** వ్యక్తిగతంగా గానీ లేదా ఒక న్యాయవాది ద్వారా గానీ పత్రాలతో కూడిన సాక్ష్యాధారాలతో హాజరై వాది యొక్క వాదనకు సమాధానం ఇవ్వాలని దీని ద్వారా ఆదేశించడమైనది. అలా చేయని పక్షంలో, ఈ విషయం చట్ట ప్రకారం విచారించి పరిష్కరించబడుతుంది.

బెలగావి వద్ద ఈ 16 డిసెంబర్ 2025 తేదీన నా ద్వారా మరియు ఈ గౌరవనీయ న్యాయస్థానం యొక్క ముద్రతో ఇవ్వబడినది.

కోర్టు ఆదేశాల మేరకు

సం/-
బెంచ్ షిరెస్తేదార్
బెలగావి
15.12.2025

సం/-
(షిరెస్తేదార్)
Prl.Sr.Civil Judge & CJM
బెలగావి

సం/-
(బి.ఆర్. నాయక్)
వాది తరపు న్యాయవాది

కోర్ట్ సీల్

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

BAJAJ FINANCE

రిజిస్టర్డ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, C/o బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్ ముంబై పూణే రోడ్ అకుర్డి పూణే 411035, **కార్పొరేట్ ఆఫీస్:** బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆఫ్ పూణే అహ్మద్ నగర్ రోడ్, విమన్ నగర్, పూణే- 411014, **బ్రాంచ్ ఆఫీస్:** బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్. మొదటి అంతస్తు డి నం. 6 2 పి961, ఇండియన్ బ్యాంక్ పైన, బాలాజీనగర్, జనగాం 506167 **అధీకృత అధికారి వివరాలు: పేరు:** విష్ణు కైమల్, **ఇమెయిల్ ID:** vishnu.kaimal@bajajfinserv.in మొబైల్ నం. +91 7972125519

అనుబంధం- IV-A
[రూల్ 8 (6)] నిబంధన చూడండి

సర్ఫేసి చట్టం 2002 కింద ఇ-వేలం అమ్మకపు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ACT") కింద స్థిరాస్తుల అమ్మకం

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (BFL) తో తనఖా పెట్టబడిన మరియు ACT నిబంధనల ప్రకారం BFL యొక్క దిగువ సంతకం చేసిన అధికారి స్వాధీనం చేసుకున్న క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించి ఇక్కడ పేర్కొన్న మొత్తాన్ని మరియు మరింత వర్తించే వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలైన వాటి రికవరీ కోసం వేలం ద్వారా విక్రయించబడుతుందని ప్రజలకు మరియు రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ తనఖాదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది, క్రింద వివరించిన సెక్యూర్డ్ ఆస్తిని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యొక్క నియమం 8 & 9 కింద **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా, ఉన్నది ఉన్నట్లుగా, ఏదైతే ఉందో అదే"** ప్రాతిపదికన అమ్మడం జరుగుతుంది. బకాయిల రికవరీకి సంబంధించిన నియమాలు ("నియమాలు") కింద వివరించబడ్డాయి:

ఇ-వేలం యొక్క వివరాలు:

రుణగ్రహీత పేరు & చిరునామా	1.బాబా మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ దాని ప్రొప్రైటర్ ద్వారా మహమ్మద్ జమీరుద్దీన్ R/o. 2-40 బచ్చన్నపేట్ బచ్చన్నపేట్ జనగాం తెలంగాణ 506221 కాంటాక్ట్-7989439190 ఇమెయిల్ ఐడి-mdzameeruddin11111@gmail.com **ఇక్కడ కూడా:** R/o. 3-25 మెయిన్ రోడ్ బచ్చన్నపేట్ జిల్లా. జోగులాంబ గద్వాల్ 506221 **ఇక్కడ కూడా:** R/o. డోర్ నెం 2-60/1 సర్వే నెం 598/B బచ్చన్నపేట్ గ్రామం & మండలం, జనగాం జిల్లా 506221 **2. రేష్మా** రేష్మా C/o మహమ్మద్ జమీరుద్దీన్ R/o. హెచ్ నెం 2-60/1 2వ వీధి రామకృష్ణ స్కూల్ ఏరియా బచ్చన్నపేట్ బచ్చన్నపేట్ మండలం జనగాం తెలంగాణ 506221 కాంటాక్ట్- 7780643906 ఇమెయిల్ ఐడి-mdzanneeruddin11111@gmail.conn 3.**మహమ్మద్ జమీరుద్దీన్** S/o మహమ్మద్‌కాశిం R/o. హెచ్ నెం 2-60/1 2వ వీధి రామకృష్ణ స్కూల్ ఏరియా బచ్చన్నపేట్ బచ్చన్నపేట్ మండలం జనగాం తెలంగాణ 506221 కాంటాక్ట్- 7989439190 ఇమెయిల్ ఐడి-mdzameeruddin11111@gmail.com
లోన్ అకౌంట్ నంబర్	**PZ29PBS13919656**
13(2) సెక్షన్ కింద చట్టబద్ధమైన డిమాండ్ నోటీసు తేదీ & అమౌంట్	నోటీస్ తేదీ **12.06.2022** డిమాండ్ అమౌంట్ **రూ. 4468532/-**
17.12.2025 నాటికి బకాయి అమౌంట్	**రూ. 4600578/- (రూపాయలు నలభై ఆరు లక్షల ఐదు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే)**
స్థిరాస్తి వివరణ	బచ్చన్నపేట్ గ్రామం & మండలం, జనగాం జిల్లా 506221 వద్ద సర్వే నం. 598/బిలోని డోర్ నం. 2-60/1లోని యావత్తు మరియు దానితో పాటు కామన్ ఏరియాలలో దామాషా వాటా (విస్తీర్ణం 2722.50 చ.అడుగులు) సరిహద్దులుగా: తూర్పు- జి. వెంకటయ్య ఖాళీ స్థలం, పడమర: గ్రామపంచాయతీ రోడ్డు, ఉత్తరం- గంగరబోయిన లక్ష్మయ్య ఖాళీ స్థలం, దక్షిణం- వెద్దీ వీరేశం ఖాళీ స్థలం
రిజర్వు ధర INR	**రూ. 49,86,862/- (రూపాయలు నలభై తొమ్మిది లక్షల ఎనభై ఆరు వేల ఎనిమిది వందల అరవై రెండు మాత్రమే)**
EMD	**₹498686/-**
ఇ-వేలం తేదీ మరియు సమయం	20/01/26 11:00 am to 1:00 pm
ఇ-వేలం పోర్టల్	https://bankauctions.in
ఇఎండి సమర్పణకు చివరి తేదీ	19/01/26
బిడ్ ఇంక్రిమెంట్ అమౌంట్ రూ.	రూ. 25000/-
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్	Not Known
ప్రాపర్టీ తనిఖీ తేదీ	ముందస్తు అపాయింట్‌మెంట్‌తో 19/12/25 నుండి 19/01/26 వరకు పని దినాలలో ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు

ఇక్కడ షెడ్యూల్ చేయబడిన తేదీన వేలం ఏ కారణం చేతనైనా విఫలమైతే, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అభీష్టానుసారం, ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకం ద్వారా సెక్యూర్డ్ ఇంట్రెస్ట్ అమలు చేయవచ్చు అని సాధారణ ప్రజలు మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు దయచేసి గమనించండి. అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి **https://bankauctions.in** మరియు **https://www.bajajfinserv.in/auction-notices** లింక్‌లను చూడండి.

తేదీ: 17/12/2025
ప్రదేశం: పుణె

అధీకృత అధికారి
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

Godrej Finance Limited

Godrej | FINANCE
A Godrej Capital Company

పబ్లిక్ నోటీసు

భారతీయ రిజర్వ్ బ్యాంక్ (నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు – బ్రాంచ్ అనుమతి) మార్గదర్శకాలు, 2025 లోని పేరా 11 మరియు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు – బాధ్యతాయుత వ్యాపార ప్రవర్తన) ...

Sd/-
గోద్రెజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

స్థలం: వరంగల్
తేదీ: 18-12-2025

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

అనుబంధం- IV-A [నియమం 9 (1) నిబంధన చూడండి]

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు

... (https://www.canfinhomes.com/SearchAuction.aspx) ... www.bankeauctionwizard.com ...

తేదీ: 17/12/2025
ప్రదేశం: ఎల్‌బి నగర్ (హైదరాబాద్)

సం/- అధీకృత అధికారి,
కెన్ ఫిన్ హోమ్స్ లి.